


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
జూలై 29, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

## సాగర్‌కు పెరిగిన వరద



శ్రీశైలం : ఈ ఏడాది కృష్ణా పరీవాహక ప్రాంతాలైన మహారాష్ట్ర, కర్ణాటకలలో కురిసిన భారీ వర్షాలకు ముందస్తుగానే జలాశయాలు జలకళను సంతరించుకున్నాయి. ఆల్మట్టి నుంచి శ్రీశైలం జలాశయం వరకు గల జలాశయాలు గత వారంలోనే గరిష్ట స్థాయి మట్టాలకు చేరాయి. అదనంగా వచ్చే వరదనంతటినీ శ్రీశైలం జలాశయం నుంచి నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలానికి 1,98,920 క్యూసెక్కుల మేర వరద పెరగడంతో సోమవారం నాలుగు గేట్లు 10 అడుగుల మేర ఎత్తి 1,08,260 క్యూసెక్కుల వరదనీటిని దిగువకు వదులుతున్నారు. కుడి, ఎడమ విద్యుదుత్పాదన కేంద్రాల ద్వారా 66,896 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం గరిష్ట స్థాయి నీటిమట్టం 312 టీఎంసీలు కాగా, వరద పోటెత్తడంతో ప్రస్తుతం 297 టీఎంసీలకు చేరింది. అలాగే, తుంగభద్రకు సోమవారం వరద పోటెత్తడంతో జలాశయంలోని నీరు 1,07,500 క్యూసెక్కులకు చేరుకుంది.పోలవరానికి గోదావరి ఉధృతి కొనసాగడంతో స్పిల్‌వే 31 మీటర్ల ఎత్తు నుంచి 6,60,977 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ముంపు మండలమైన వేలేరుపాడులో ఎద్దులవాగు వంతెన నీట మునగడంతో 18 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.



### ఆగస్ట్ 6న ఢిల్లీకి సీఎం బృందం..

# బీసీ బిల్లుపై ధర్నా!

**5న మంత్రులు, ఎంపిలు, ఎంఎల్‌ఎలతో ఢిల్లీకి సిఎం రేవంత్**

**3 రోజులు హస్తినలోనే మకాం,, రాష్ట్రపతి, ప్రధాని కలవనున్న సిఎం బృందం**

**ఎన్‌డిఎ కూటమి నేతలతోనూ చర్చలు 7న రాష్ట్రపతిని కలవనున్న సిఎం**

**పెండింగ్‌లో ఉన్న బిసి రిజర్వేషన్ల బిల్లును ఆమోదించాలని కోరనున్న బృందం**

**5న పార్లమెంట్‌లో వాయిదా తీర్మానం అంతర్రాష్ట్ర చెక్‌పోస్టుల రద్దు**

**అన్ని మున్సిపాలిటీలలో మైక్రో బ్రూవరీస్ ఏర్పాటు: కేబినెట్‌లో కీలక నిర్ణయాలు**

హైదరాబాద్: బిసి రిజర్వేషన్‌ల విషయంలో కేంద్ర వైఖరిని నిరసిస్తూ ఢిల్లీలో భారీ ధర్నా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సోమవారం మంత్రివర్గ సమావేశం సుమారు 5 గంటల పాటు జరగ్గా ఈ భేటీలో పలు అంశాలకు ఆమోదం తెలిపారు. ఈ నేపథ్యంలోనే వచ్చేనెల 5వ తేదీన మంత్రులతో కలిసి సిఎం రేవంత్‌రెడ్డి మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలతో కలిసి ఢిల్లీకి వెళ్లనున్నారు. రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము, ప్రధాని మోడీ, కేంద్రమంత్రులను సిఎం బృందం కలువనుంది. దీంతోపాటు బిసి రిజర్వేషన్‌ల విషయంలో ఇండియా కూటమి మద్ధతు కూడా ఈ బృందం కోరనుంది. బిసి రిజర్వేషన్‌లకు సంబంధించి బిల్లు రాష్ట్రపతి దగ్గర పెండింగ్ ఉండడంతో దానిని త్వరితగతిన ఆమోదించాలని ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించింది. వీటితో పాటు రవాణా శాఖకు సంబంధించి రాష్టంలో ఉన్న అంతరాష్ట్ర చెక్ పోస్టులను రద్దు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. చెక్ పోస్టులు సిబ్బంది కాకుండా ఇకపై వాహన్, అడ్వాన్స్ సిసి కెమెరాల ద్వారా మానిటరింగ్ కొనసాగుతుంది. కోర్ తెలంగాణ అర్బన్ సిటీ ఏరియాతో పాటు రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కార్పొరేషన్స్ లో మైక్రో బ్రూవరీస్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మైక్రో బ్రూవరీస్ చట్టానికి పలు సవరణలు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. బిసిలకు 42శాతం రిజర్వేషన్లపై కల్పించే బిల్లులను వెంటనే ఆమోదించాలని కోరుతూ రాష్ట్రపతిని కలిసి విజ్ఞప్తి చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో బిసిల రిజర్వేషన్ల సాధనకు ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని, అందు కు సంబంధించిన కార్యాచరణను ప్రకటించాలని కేబినెట్‌లో భేటీలో ప్రభుత్వం నిర్ణయించింది. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నందున ఆగష్టు 05వ తేదీన బిసిల రిజర్వేషన్ల బిల్లుల ఆమోదంలో జరుగుతున్న జాప్యానికి నిరసన తెలిపేందుకు పార్లమెంట్‌లో పార్టీ ఎంపిల ద్వారా వాయిదా తీర్మానం ఇవ్వాలని కేబినేట్ నిర్ణయించింది.

### 200 మంది ప్రతినిధులతో రాష్ట్రపతితో భేటి

ఆగష్టు 06వ తేదీన రాష్ట్రంలోని మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులందరితో

(మిగతా 2వ పేజీలో)



## బెస్ట్ పాలసీలన్నీ సింగపూర్ నుంచే వస్తున్నాయి: సీఎం చంద్రబాబు

**సింగపూర్‌లో చంద్రబాబు పర్యటన**

**రెండో రోజు ఏపీ-సింగపూర్ బిజినెస్ ఫోరం సదస్సుకు హాజరు**

**సింగపూర్‌తో తాము 30 ఏళ్లుగా పనిచేస్తున్నామని వెల్లడి**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు సింగపూర్ పర్యటన రెండో రోజు ఏపీ-సింగపూర్ బిజినెస్ ఫోరం సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగిస్తూ... ప్రపంచంలో ఎలాంటి బెస్ట్ పాలసీలు వస్తున్నా, అవి సింగపూర్ నుంచే వస్తున్నాయని అన్నారు. సింగపూర్ ప్రభుత్వంతో తాము 30 ఏళ్లుగా పనిచేస్తున్నామని చెప్పారు. తాను 90వ దశకంలో మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు, హైదరాబాదు ఉప్పల్ లో సింగపూర్ టౌన్ షిప్ ఏర్పాటు చేయాలని కోరానని వెల్లడించారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లోనూ సింగపూర్ తరహాలో వరల్డ్ క్లాస్ సిటీ నిర్మించాలని దృఢ సంకల్పంతో ఉన్నామని అన్నారు. రాజధాని మాస్టర్ ప్లాన్ ఉచితంగా ఇచ్చేందుకు సింగపూర్ ముందుకువచ్చిందని తెలిపారు. 2014లో ఏపీ మాస్టర్ ప్లాన్ కోసం సింగపూర్ వచ్చానని, గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పులను చక్కదిద్దేందుకే ఇప్పుడు మళ్లీ వచ్చానని

(మిగతా 2వ పేజీలో)



## తెలంగాణ హైకోర్టులో నలుగురు కొత్త జడ్జిల నియామకం



## భారత్-పాకిస్థాన్ సహా ఆరు యుద్ధాలు ఆపేశాను ::: ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు

భారత్-పాక్ యుద్ధంలో జోక్యం చేసుకున్నానని మరోసారి ట్రంప్ వ్యాఖ్య

నేను లేకుంటే ఆరు పెద్ద యుద్ధాలు జరిగేవన్న ట్రంప్

యుద్ధం చేస్తే వాణిజ్య ఒప్పందాలు కుదర్చుకోనని చెప్పానని వ్యాఖ్య

### సభలో ఆపరేషన్ సిందూర్‌పై

# వాడీవేడీ చర్చ

**పార్లమెంట్‌లో సోమవారం కొనసాగిన రభస**

**బిహార్‌లో ఓటర్ల జాబితా సవరణపై చర్చ చేపట్టాలని రాజ్యసభలో పట్టుబట్టిన విపక్షసభ్యులు**

**పార్లమెంట్ మకర ద్వారం ముందు విపక్షాల ఆందోళనలు**

న్యూఢిల్లీ: పహల్గాం ఉదంతం, ఆపరేషన్ సిందూర్‌పై తక్షణం చర్చ జరపాలన్న విపక్షాల డిమాండ్లకు తలొగ్గి సోమవారం వివరణలతో చర్చను మొదలెట్టిన అధికార పక్షం, ప్రభుత్వ వివరణను తీవ్రంగా తప్పు బడుతూ విపక్షసభ్యులు చేసిన నినాదాలతో పార్లమెంట్ ఉభయసభలు దద్దరిల్లాయి. ప్రభుత్వం తరఫున రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌లు లోక్‌సభలో సుదీర్ఘంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వాదనను బలంగా వినిపించారు. ఇదేసమయంలో జైశంకర్ ప్రసంగాన్ని విపక్ష సభ్యులు అడ్డుకోవడం, అడ్డుకున్నందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా జోక్యంచేసుకుని కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించడంతో సభలో ఆగ్రహావేశాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ఓవైపు ఆపరేషన్ సిందూర్‌పై చర్చ

(మిగతా 2వ పేజీలో)





'డార్క్ వెబ్‌సైట్స్ ద్వారా ఫోన్ల ట్యాపింగ్.. సీఎంపై సిట్‌కు ఫిర్యాదు చేశా'




'లోకల్‌బాడీ ఎన్నికల్లో బీసీలకు పెద్ద పీట వేస్తాం'

## ఆపరేషన్ మహదేవ్ పహల్గాం ఉగ్రదాడి మాస్టర్‌మైండ్ హతం

**మరో ఇద్దరు ముష్కరులు కూడా.. మట్టుబెట్టిన ఎలైట్ కమెండోలు**

**సమీపంలో నక్కిన మరో ఉగ్ర ముఠా.. భీకరంగా కొనసాగుతున్న ఎన్‌కౌంటర్**

**భారీగా అదనపు బలగాల మోహరింపు**



శ్రీనగర్: 'పహల్గాం' గాయానికి ప్రతీకారం మొదలైంది. దేశమంతటా ఆగ్రహావేశాలు రగిల్చిన ఆ దాడికి పాల్పడ్డ ఉగ్ర ముష్కరులకు కౌంట్‌డౌన్ మొదలైంది. పహల్గాం దాడి సూత్రధారి అయిన ఉగ్ర ముష్కరుడు హషీం మూసా అలియాస్ సులేమాన్ అలియాస్ ఆసిఫ్‌ను భద్రతా దళాలు సోమవారం మట్టుబెట్టాయి. జమ్మూ కశ్మీర్‌లో శ్రీనగర్ శివార్లలోని అటవీ ప్రాంతంలో 'ఆపరేషన్ మహదేవ్' పేరిట జరిపిన భీకర ఎన్‌కౌంటర్‌లో సులేమాన్‌తో పాటు మరో ఇద్దరు ఉగ్రవాదులను ఎలైట్ పారా కమెండో దళాలు కాల్చిపారేశాయి. వారిని జిబ్రాన్, హంజా అఫ్గానీగా గుర్తించారు. జిబ్రాన్ గతేడాది సోనామార్గ్‌లో టన్నెల్ ప్రాజెక్టు పనులు చేస్తున్న సిబ్బందిని పొట్టన పెట్టుకున్న ఉగ్ర ముఠా సభ్యుడని అధికార వర్గాలు వెల్లడించాయి. ఎన్‌కౌంటర్ ప్రాంతం నుంచి ఒక ఎం4 కార్బైన్, రెండు ఏకే రైఫిళ్లు, మందుగుండు, గ్రెనేడ్లు తదితరాలు స్వాధీనం చేసుకున్నా రు. ముష్కరుల మృత దేహాలను బలగాలు స్థానిక పోలీసులకు అప్పగించాయి. ఈ ముష్కరులకు సన్ని హితులైన మరో ఉగ్ర ముఠా సభ్యులు సైతం ఎన్‌కౌంటర్ ప్రాంతానికి సమీపంలోనే నక్కినట్టు


(మిగతా 2వ పేజీలో)

# ప్రజావాణిలో ఫిర్యాదులను పట్టించుకోని మున్సిపల్ అధికారులు

## ఇక ప్రజావాణి వల్ల ప్రయోజనం ఏమిటో అధికారులే చెప్పాలి...! ఆధారాలతో సహా అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు... అయినా చర్యలు శూన్యం స్పందించని ఉన్నతాధికారులు... చేతివాటాన్ని ప్రదర్శిస్తున్న కిందిస్థాయి సిబ్బంది

**( వార్త మిర్రర్ ప్రత్యేక ప్రతినిధి)**





ప్రజావాణిలో ఇచ్చే ఫిర్యాదులకు ఎల్బీనగర్ మున్సిపల్ కార్యాలయంలో అతి గతి లేకుండా పోయింది. అసలు ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను స్వీకరిస్తున్న అధికారులు, సంబంధిత శాఖలకు పంపడంతోనే తమ పని అయిపోయిందని భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. ప్రజావాణి ఫిర్యాదులపై ఆయా శాఖల ఉన్నతాధికారులు దృష్టి సారించకపోవడంతో, ప్రజలిచ్చిన ఫిర్యాదులు బుట్టదాఖలవుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎల్బీనగర్ మున్సిపల్ సర్కిల్ పరిధిలోని లింగోజిగూడ డివిజన్లో ఒక అక్రమ నిర్మాణం పై సామాజిక కార్యకర్త ఒకరు డిప్యూటీ కమిషనర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. ఆధారాలన్నీ సమర్పించి, అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలని సదరు సామాజిక కార్యకర్త డిప్యూటీ కమిషనర్ ను కోరగా, ఆయన వెంటనే స్పందించారు. టౌన్ ప్లానింగ్ విభాగానికి ఫిర్యాదుదారుడు ఇచ్చిన దరఖాస్తును పంపించారు. అయితే టౌన్ ప్లానింగ్ విభాగంలో ఏమి జరిగిందో ఏమో కానీ ఇప్పటివరకు ఆ అక్రమ భవన నిర్మాణం పై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. సదరు భవన నిర్మాణదారుడు %ం%ం2 అనుమతి తీసుకుని, %ం%ం3 నిర్మాణాన్ని చేపడుతున్నాడని, దీనివల్ల మున్సిపల్ ఆదాయానికి గండి పడటంతో పాటు, నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుందని ఫిర్యాదుదారుడు తన దరఖాస్తులో పేర్కొన్నారు. అయితే, నిర్మాణం వైపు టౌన్ ప్లానింగ్ అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడం వెనుక కిందిస్థాయి సిబ్బంది చేతివాటమేనని తెలుస్తోంది. కిందిస్థాయి సిబ్బంది అక్రమ భవన నిర్మాణం చేపడుతున్న వ్యక్తులతో కుమ్మక్కై, నోటీసులు ఇచ్చామని చెప్పి ఉన్నతాధికారులను తప్పుదారి పట్టిస్తున్నట్లుగా సమాచారం. ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదులపై కూడా అధికారులు స్పందించకపోతే, ఇక ప్రజావాణి నిర్వహించి ప్రయోజనం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

# సభలో ఆపరేషన్ సిందూర్‌పై వాడీవేడీ చర్చ

జరుగుతుండగానే బిహార్‌లో ఓటర్ల జాబితా సమగ్ర సవరణపైనా చర్చ జరపాలని విపక్ష సభ్యులు రాజ్యసభలో పట్టుబట్టారు. దీంతో సభ పలుమార్లు వాయిదాపడి చివరకు అర్థాంతరంగా ముగిసి మంగళవారానికి వాయిదాపడింది. తొలుత లోక్‌సభలో ఆపరేషన్‌సిందూర్‌పై చర్చపై రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు. " ఆపరేషన్ సిందూర్ అనేది ముమ్మాటికీ చరిత్రాత్మకమైన సైనిక చర్య. ఉగ్రవాదంపై అత్యంత ప్రభావవంతమైన భారత విధానాన్ని ఈ ఆపరేషన్ ప్రపంచానికి చాటింది. యుద్ధరంగంలో తమ ధైర్యసాహసాలను ప్రదర్శించిన ధైర్యవంతులైన సైనికులందరికీ నా సెల్యూట్. పాక్ పౌరులకు, వారి ఆస్తులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా పక్కా ప్రణాళికతో ఈ ఆపరేషన్‌కు పథకరచన చేశారు. కేవలం ఉగ్రవాదులకే భారీ నష్టం చేకూర్చాం. కేవలం 22 నిమిషాల్లో 9 కీలక ఉగ్రస్థావరాలపై మెరుపుదాడి చేసి మన సత్తా చాటాం. ఊహించని మెరుపుదాడితో చేష్టలుడిగిన పాక్ డైరెక్టర్స్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్(డీజీఎంఓ) స్వయంగా ఫోన్ చేసి తమకు ఉద్రిక్తతలను పెంచే ఉద్దేశ్యంలేదని స్పష్టంచేశారు. ఆలోపు పాక్ జరిపిన డ్రోన్, క్షిపణి దాడులను మన ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థలు విజయవంతంగా నిర్వీర్యంచేశాయి. మన దాడులకు ప్రతీగా పాక్ జరిపిన దాడుల్లో భారత్‌లో ఏ ఒక్క కీలక స్థావరం, ఆయుధాగారం దెబ్బ తినలేదు. ఉగ్రవాదుల స్థావరాలు, వాళ్లకు మద్దతిచ్చేవాళ్లను అంతంచేసేందుకే ఆ ఆపరేషన్. లక్ష్యం నెరవేరిన కారణంగానే ఆపరేషన్ సిందూర్‌ను ఆపేశాం. ఇందులో ఎవరి బలవంతం, ప్రోద్బలం, ప్రమేయం లేవు. బయటిశక్తుల (అమెరికా, ట్రంప్) కారణంగానే పాక్‌పై మనం దాడులను ఆపేశామనడంలో వాస్తవం లేదు. భారత వాయుసేన అసాధారణ దాడులు, సరిహద్దు వెంట ఆర్మీ దీటైన జవాబుకు తోడు నావికాదళం దాడులకు దిగొచ్చన్న భయాలతో పాక్ కాళ్లబేరానికొచ్చింది" అని రాజ్‌నాథ్ స్పష్టంచేశారు. "మమ్మల్ని విపక్షాలు అడగదల్చుకుంటే ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందా? అని ఒక్కటే ప్రశ్న వేయాలి. అందుకే మేం అవును అని సూటి సమాధానం చెప్తాం. పాక్ దాడుల్లో మన సైనికులెవరూ వీరమరణం పొందలేదు. ఏ పరీక్షలోనైనా ఫలితమే ముఖ్యం. పరీక్ష రాసేటప్పుడు పెన్సిల్ విరగడము, కలం కనిపించకుండా పోవడమూ సాధారణం. పరీక్షలో ఉత్తీర్ణత సాధించడమే ముఖ్యం. ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలను సైనికదళాలు 100 శాతం కచ్చితత్వంతో సాధించాయి. పాక్‌తోగానీ మరే ఇతర దేశంతోగానీ ఎప్పుడూ విజయవంతమైన ప్రభుత్వాల సారథ్యంలో స్నేహాన్నే భారత్ కోరుకుంటోంది. గతంలో భారత్ 'లాహోర్ బస్సు యాత్ర' బాషలో మాట్లాడితే ధూర్త పాక్‌కు బోధపడలేదు. వాళ్లకు అర్థమయ్యేలా ఈసారి మేం 'బాలాకోట్ దాడి' భాషలో మాట్లాడాం. భారత్ ఏ దేశంతోనైనా కరచాలనం కోసం స్నేహహస్తమే అందిస్తుంది. చేతిని మెలిపెట్టాలని చూస్తేమాత్రం ఆ చేతినే విరిచేస్తుంది. పౌరుల ప్రాణాలకు హాని తలపెట్టాలని చూస్తే భారత్ ఏ స్థాయిలో విరుచుకుపడుతుంతో ఆపరేషన్ సిందూర్ కళ్లకుకట్టింది. భారత్‌ను ఏనాటికీ ఓడించలేమని పాక్ పాలకులకు అర్థమైంది. అందుకే ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్నారు. కానీ అది వాళ్లనే మింగేస్తోంది.




అమాయక పాక్ ప్రజలనూ చంపేస్తోంది. ఆపరేషన్ ముగియలేదు. పాక్ మళ్లీ తోక జాడిస్తే మళ్లీ సిందూర్ మొదలవుతుంది" అని రాజ్‌నాథ్ అన్నారు.

### వాణిజ్య అంశాల్లో సిందూర్ ప్రస్తావన రాలేదు:

జైశంకర్‌ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో చర్చ సందర్భంగా విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ మాట్లాడారు. "ఆపరేషన్ సిందూర్ వేళ ట్రంప్, మోదీ మధ్య ఎలాంటి ఫోన్ సంభాషణ జరగలేదు. అమెరికాతో వాణిజ్యానికి, ఈ ఆపరేషన్‌కు సంబంధం లేదు. ది రెసిస్టెంట్ ఫ్రంట్‌ను అంతర్జాతీయ ఉగ్రసంస్థగా ప్రకటించడంలో విజయం సాధించిన భారత దౌత్యానికి కృతజ్ఞతలు చెప్పాల్సిందే. మనం పాక్ నడిబొడ్డులోని బహావల్పూర్, మురిద్కేలోని స్థావరాలను నేలమట్టంచేయగలమని ఎవరైనా ఊహించారా?. పహల్గాం దాడిని బ్రిక్స్, క్వాడ్ కూటములేకాదు ఎన్నో దేశాలు ఖండించాయి. పాక్‌పై దాడిచేశాక దాడులను ఆపాలని పాక్ నుంచే అభ్యర్థన వచ్చింది. కానీ మేం పాక్ డైరెక్టర్స్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్(డీజీఎంఓ) నుంచి అభ్యర్థన వస్తేనే ఆపుతామని చెప్పాం" అన్నారు.

### ప్రతిపక్షాలపై అమిత్ షా ఆగ్రహం..

విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రసంగిస్తుంటే విపక్ష సభ్యులు పదేపదే అడ్డుతగిలారు. హోం మంత్రి అమిత్ షా జోక్యంచేసుకుని కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. "ఆపరేషన్ సిందూర్‌పై మంత్రి జైశంకర్ చేసిన ప్రకటనను కాంగ్రెస్ సభ్యులు అస్సలు విశ్వసించట్లేరు. బయటివాళ్లు (ట్రంప్) చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్‌కు నమ్మకం ఎక్కువ. మీ పార్టీలో విదేశీయుల అభిప్రాయాలకు ఎంతటి విలువుందో ఇప్పుడే తెలుస్తోంది. మీ అభిప్రాయాలను పార్లమెంట్‌పై రుద్దకండి. విదేశీయులను నమ్మినందుకే మీరు విపక్షంలో కూర్చున్నారు. ట్రంప్ వంటి విదేశీయుల మాటలను ఇలాగే నమ్ము తూ పోతే మీరు ఇలాగే మరో 20 సంవత్సరాలు విపక్షంలోనే ఉండిపోతారు" అని వ్యాఖ్యానించారు.

### ప్రశ్నలు కురిపించిన కాంగ్రెస్

చర్చలో కాంగ్రెస్ తరఫున లోక్‌సభలో ఉపనేత గౌరవ్ గొగోయ్ మాట్లాడుతూ ప్రభుత్వంపై ప్రశ్నలు సంధించారు. " పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను తిరిగి స్వాధీనం చేసుకునే ఉద్దేశం మోదీ సర్కార్‌కు లేనట్లుంది. నిజంగా తిరిగి హస్తగతం చేసుకునే ఆలోచనే ఉంటే హఠాత్తుగా ఆపరేషన్ సిందూర్‌ను ఎందుకు ఆపాల్సి వచ్చింది?. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు పీఓకేను స్వాధీనంచేసుకుంటాం?. పాక్, భారత్ పరస్పర సైనిక చర్యలకు ముగింపు పలికింది తానేనని ట్రంప్ 26 సార్లు ప్రకటించుకోవాల్సిన అవసరం ఏమొచ్చింది?. భారత్, పాక్ యుద్ధం ఆపితేనే వాణిజ్యం కొనసాగి స్తానని ట్రంప్ అమెరికా వాణిజ్య కత్తిని చూపి బెదిరించారా?. ఇంట్లో చొరబడి మరీ చంపుతామని ఇప్పటికి ఎన్నోసార్లు మోదీ అదే డైలాగ్‌లు కొడుతున్నారు. మరి సిందూర్ పరిసమాప్తంకాలేదని, పాక్ దాడిచేస్తే మళ్లీ మొదలవుతుందని వాళ్లే చెబుతున్నారు. అలాంటప్పుడు సిందూర్ విజయవంతమైందని ఎలా అంటారు? యుద్ధం చేయడం తమ విధానం కాదంటారు? మరి సిందూర్‌వేళ చేసిందేంటి? వాళ్ల అధీనంలోని భూభాగాన్ని స్వాధీనంచేసుకోవడానికి సిందూర్ చేయలేదంటున్నారు. మరి దేని కోసం చేసినట్లు? సిందూర్ వేళ ఎన్ని యుద్ధవిమానాలను కోల్పోయాం?" అని గొగోయ్ ప్రశ్నించారు.

### డిప్యూటీ ఛైర్మన్‌కు 26 నోటీసులు

బిహార్ ఓటర్ల జాబితా అంశంతోపాటు ఇతర రాష్ట్రాల్లో బెంగాలీ వలసకూలీలు వివక్షను ఎదుర్కొనే పలు అంశాలపై రాజ్యసభలో చర్చించాలంటూ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్‌కు మొత్తం 26 వాయిదా తీర్మానాలు వచ్చాయి. వీటన్నింటినీ ఆయన తోసిపుచ్చారు. జోరీఅవర్ సెషన్‌ను మొదలుపెట్టాలని నామినేటెడ్ సభ్యురాలు సుధామూర్తిని హరివంశ్ కోరగానే విపక్షసభ్యులు ఆందోళన పెంచారు. ఓటు చోరీని ఆపాలి అని నినాదాలుచేశారు. దీంతో మధ్యాహ్నం సెషన్‌లోపే సభ రెండుసార్లు వాయిదాపడింది. తర్వాత సభ మొదలైనా మళ్లీ ఇదే పునరావృతమైంది. దీంతో సభను మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదావేశారు. తర్వాత సభ మొదలైనా విపక్షసభ్యులు వెల్‌లోకి దూసుకొచ్చి నినాదాలిస్తూ సభ జరక్కుండా అడ్డుకున్నారు. దీంతో చేసేదిలేక సభను మంగళవారానికి వాయిదావేశారు.



## దాసరి నారాయణరావునగర్‌లో ఘనంగా బోనాల వేడుకలు

### ముఖ్యఅతిథిగా హాజరైన 38వ వార్డు కంటెస్టెడ్ కార్పొరేటర్ అబ్బనమోని మహేశ్వరి గోపి యాదవ్

వార్త మిర్రర్, బాల పూర్ : మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 38 వ వార్డు డివిజన్ జిల్లేలగూడ దాసరి నారాయణ రావు కాలనీ శ్రీ ముత్యాలమ్మ గుడి దగ్గర బోనాలు ఎ ేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోతురాజు వేడుకలో ముఖ్య అతిథిగా 38వ వార్డు కంటెస్టెడ్ కార్పొరేటర్ అబ్బనమోని మహేశ్వరి గోపి యాదవ్ హాజరయ్యారు. బోనాల వేడుకలను భక్తిశ్రద్ధలతో భక్తులు నిర్వహించారని, అమ్మవారి ఆశీర్వాదంతో అందరూ చల్లంగా ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు .ఆలయం కమిటి సభ్యులు మహేష్ యాదవ్, మద్ది యాదగిరి యాదవ్ , బెల్లి మల్లేష్ యాదవ్, వర్ధం నాగేశ్ యాదవ్ , బచ్చనమోని సైదులు యాదవ్, వంగూరి యాదయ్య యాదవ్, తోలుసూరి నరసింహా యాదవ్, బాత్కా మురళి యాదవ్ , వర్ధం నాని యాదవ్, బెల్లి శివ యాదవ్, మామిడి ప్రమోద్ మరియు కాలని పెద్దలు అందరు పాల్గొన్నారు.






## మీర్‌పేట తిరుమలానగర్‌లో మొక్కలు నాటిన అనిల్ యాదవ్

వార్త మిర్రర్, బాలాపూర్ : మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్లోని తిరుమలానగర్ కాలనీ హరిహర క్షేత్రం వద్ద తులసీ వనం స్థానిక మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్, మాజీ జిల్లేలగూడ ఎంపీటీసీ శ్రీమతి ఎనుగుల అనిత అనిల్ యాదవ్ మొక్కలను నాటారు. వనమహోత్సవం లో భాగంగా కాలనీవాసులకు పూల మొక్కలను ఈ సందర్భంగా అందజేశారు. ముఖ్య అతిథు లుగా స్థానిక మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్, మాజీ జిల్లేలగూడ ఎంపీటీసీ శ్రీమతి ఎనుగుల అనిత అనిల్ యాదవ్, మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ ఫారెస్ట్ ఆఫీసర్ వెంకట సుదీర్ , కాలనీవాసులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆగస్ట్ 6న ఢిల్లీకి సీఎం బృందం.. బీసీ బిల్లుపై ధర్నా!

ఛలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించి జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఆగస్టు 07వ తేదీన ముఖ్యమంత్రితో పాటు మంత్రులు, పార్టీ ఎంపిలు, ఎమ్మెల్సీలు దాదాపు 200 మంది ప్రతినిధులతో రాష్ట్రపతిని కలిసి బిల్లుల ఆమోదం కోరుతూ వినతి పత్రం అందించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

### గతంలో కెసిఆర్ చేసిన చట్టానికి ప్రభుత్వం సవరణలు

గతంలో కెసిఆర్ తెచ్చిన చట్టంతో బిసిల రిజర్వేషన్ల పెంపునకు ప్రధాన అడ్డంకిగా మారడంతో రాష్ట్ర ప్రభు త్వం జూలై 10వ తేదీన జరిగిన కేబినేట్ మీటింగ్‌లో ఆ చట్టాన్ని సవరించాలని నిర్ణయం తీసుకుంది. చట్ట సవరణ చేస్తూ ఆర్డినెన్సు తీసుకురావాలని ప్రభుత్వం తీర్మానించింది. చట్టంలో ఉన్న 50 శాతం రిజర్వేషన్ల సీలింగ్ నిబంధనను ఎత్తివేసేలా సవరణ ఆర్డినెన్స్ ఫైల్‌ను జులై 14వ తేదీన ప్రభుత్వం గవర్నర్‌కు పంపించింది. ఈ ఆర్డినెన్స్ ఫైలును కూడా గవర్నర్ రాష్ట్రపతి పరిశీలనకు పంపించింది. అందుకే బిసి రిజర్వేషన్లకు సంబంధించిన రెండు బిల్లులు, ఒక ఆర్డినెన్స్‌ను వెంటనే ఆమోదించాలని రాష్ట్ర కేబినేట్ రాష్ట్రపతికి విజ్ఞప్తి చేయటంతో పాటు ఆగష్టు 5, 6, 7 తేదీల్లో జాతీయ స్థాయిలో అవసరమైన కార్యాచరణ చేపట్టాలని కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకుంది.

## బెస్ట్ పాలసీలన్నీ సింగపూర్ నుంచే వస్తున్నాయి: సీఎం చంద్రబాబు

చంద్రబాబు స్పష్టం చేశారు. నవంబరు 14, 15 తేదీల్లో ఏపీలో సీఐఐతో కలిసి సదస్సు నిర్వహిస్తున్నామని, ఈ సదస్సుకు సింగపూర్ ప్రతినిధులను కూడా ఆహ్వానిస్తున్నామని చెప్పారు. భారత్ కు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నాయకులు మిక్స్‌డ్, సోషలిస్ట్ ఆర్థిక సిద్ధాంతాలను అనుసరించారని వెల్లడించారు. దాంతో భారత్ చాలాకాలం పాటు వెనుకబాటుతనంతో బాధపడిందని, అలాకాకుండా 1947 నుంచే ఆర్థిక విధానాల్లో పోటీపడి ఉంటే భారత్ ఈపాటికి ఉన్నత స్థానంలో ఉండేదని అన్నారు. చివరికి 1991 వచ్చాక గానీ భారత్ ఆర్థిక సంస్కరణ పట్టలేదని తెలిపారు. భారత్ లో ఆర్థిక సంస్కరణలు వచ్చిన 13 ఏళ్లకు చైనా కూడా సంస్కరణలు తీసుకువచ్చిందని చంద్రబాబు గుర్తుచేశారు.

## ప్రజా పాలనలో ప్రతి పల్లెకు మద్యం దుకాణాల ఏర్పాటు చేయడం సిగ్గుచేటు .!

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆగ్రహం




యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణలో అమలు కాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి పాలన చేతకాక తెలంగాణ ప్రగతిని దెబ్బతీసి ఆదాయం కోసం మద్యం అమ్మకాలనే నమ్ముకున్న అసమర్థత కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పగా ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటూ పల్లె పల్లెనా మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి మద్యం ప్రియుల బలహీనతను తమ ఖజానాకు ఆదాయం వనరులుగా మార్చుకుంటున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలో రాబోతున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ తెలంగాణ నీళ్లను ఆంధ్రకు నీళ్లు పంపిస్తూ, తెలంగాణ ఆదాయాన్ని ఢిల్లీకి పంపిస్తూ.! తెలంగాణ ఆదాయాన్ని దెబ్బతీస్తూ ఆదాయం కోసం, రాత్రిళ్ళు నిర్వహించాల్సిన డ్రంక్ అండ్ డ్రైవ్ ని ఉదయం పూట కూడా నిర్వహిస్తూ కూలినాలి జనాలపై పేద మధ్యతరగతి ప్రజలను నిలువు దోపిడీ చేస్తుంది. ఈ ప్రజా పాలన ప్రభుత్వం అన్నారు, ప్రజా పాలనని చెప్పుకుంటూ గ్రామాల్లో పారిశుధ్యం పై నిర్లక్ష్యం.! సంక్షేమ హాస్టల్ లపై నిర్లక్ష్యం.! ప్రభుత్వ హాస్పిటల్ లపై నిర్లక్ష్యం.! రైతు సంక్షేమంపై నిర్లక్ష్యం.! ప్రభుత్వ బడులపై నిర్లక్ష్యం.! గత ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలపై నిర్లక్ష్యం అని ఆవేదన వ్యక్తం చేశారు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ కెసిఆర్ లాంటి మహా నాయకుని పై ప్రతి వేదికపై ఆరోపణలు చేస్తూ ప్రజల ఆదాయాన్ని గండి కొడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని త్వరలో ప్రజలు గద్దె దింపుతారని తెలిపారు



## విజయవంతంగా విశ్వబ్రాహ్మణ చైతన్య యాత్ర

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో విశ్వ బ్రాహ్మణ చైతన్య యాత్ర పేరుతో హైదరాబాద్ ట్యాంక్ బండ్ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహం దగ్గర నుండి శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి మఠం, కందిమల్లాయపల్లె, ఆంధ్ర ప్రదేశ్ వరకు 450 కిలోమీటర్లు పాదయాత్ర విజయవంతంగా జరిగిందనీ సంఘం సభ్యులు తెలిపారు. ఈ పాదయాత్ర ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జగన్మాత ఈశ్వరీ దేవి మఠాధి పతులు శ్రీశ్రీశ్రీ వీర శివకుమార స్వాములవారు, తెలంగాణ రాష్ట్ర మాజీ స్పీకర్ మధు సూదనా చారి, హైదరాబాద్ ఏసిపి కె కిరణ్ కుమార్, బాపట్ల జిల్లా బిజెపి అధ్యక్షులు కొండ ముది బంగారు బాబు లు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం పటాన్ చేరు నియోజకవర్గ అధ్యక్షులు కంజర్ల కృష్ణమూర్తి చారి,అఖిలభారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాధం, మధుచారి లు పాల్గొన్నారు. కృష్ణమూర్తి చారి మాట్లాడుతూ విశ్వకర్మలు అందరం ఐకమత్యంగా ఉండాలని, మన ఐక్యతే మనకు బలమని, విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ అధ్యక్షుడు పుష్పగిరి ని మరియు పాదయాత్ర చేసిన వారి బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపి, ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరుకున్నారు, ఈ కార్యక్రమంలో ఎందరో విశ్వకర్మలు పాల్గొన్నట్లు ఆయన తెలిపాడు.




## అభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు.సోమవారం శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక నియోజకవర్గ ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను జోనల్ కమిషనర్ హేమంత్ భోర?డే తో కలిసి చర్చించారు..ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ గౌడ్,కిరణ్,సంగమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..



## చిలువేరు నరసింహ దశదిన కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని శ్రీ రాఘవేంద్ర ఫంక్షన్ హాల్లో గ్రామానికి చెందిన బాల్యమిత్రుడు చిలువేరు అంజయ్య ( ఆర్టీసీ) సీనియర్ రిపోర్టర్ చిలువేరు వీరేశం గారి తండ్రి చిలువేరు నరసింహా దశదినకర్మ కార్యక్రమాని హాజరై, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, గ్రామ మాజీ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి.బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాచకొండ రవీంద్ర చారి, కొండ గిరి గౌడ్, రసాల వెంకటేష్ సాగర్, తెలంగాణ బిక్షం, గుండమల్ల సతీష్, రిపోర్టర్ సికిలమెట్ల ప్రభాకర్, చిలువేరు వెంకులు, చిలువేరు బుగ్గ రాములు, గిరి తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్‌లో తెలంగాణ మైదాన ప్రాంత గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : తెలంగాణ మైదాన ప్రాంత గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం జబ్బర్ నాయక్ అధ్యక్షతన మియాపూర్ యం. ఏ. నగర్ యం. సి. పి. ఐ. (యూ) పార్టీ ఆఫీసులో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ మైదాన ప్రాంత గిరిజన సంఘం రాష్ట్ర కన్వీనర్ వి తుకారాం నాయక్ మాట్లాడుతూ మన రాష్ట్రంలో 50 లక్షల పైగా ఉన్న వారి చైతన్యాన్ని పెంచెందుకు సంఘటిత ఉద్యమాలను చేయాలని మహిళలు యువజనులను విద్యార్థుల వివిధ రంగాలలో పనిచేస్తున్న గిరిజన ఉద్యోగులలో గిరిజన సంఘంలో చేర్పించడానికి వారికోసం ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలని కోరడం జరిగింది . తాండల గ్రామపంచాయతీలను రెవిన్యూ గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలి తండాల అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేయాలి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కుల గణనలో ఎస్టీ లంబాడి ఏరుకుల యానాది చెంచులు ఆదివాసులు జనాభాను బహిర్గతం చేయాలి . ఎస్టీలు సాగు చేస్తున్న లావణ్య సీలింగ్ పోడు భూములను స్వాసితంగా పూర్తి హక్కులతో అసెంబ్లీలో చట్టం చేసి పట్టాలు ఇవ్వాలి రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో 100% రిజర్వేషన్ ఏర్పాటు ప్రభుత్వం అమ్ములు చేయాలి కేంద్ర ప్రభుత్వం ఎమ్మెల్యే ఎంపీల స్థానాలను పెంచే పునర్విభజన లో రాష్ట్రం జనాభా యూనిట్ గా కాకుండా జిల్లా జనాభా యూనిట్ గా ఆధారంగా ఎస్టీలను ఎమ్మెల్యే ఎంపీ రిజర్వేషన్ సీట్లు కేటాయించాలి. ఎస్టీలను రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వం 7.5% ను పెరిగిన జనాభా ఆధారంగా 14 శాతానికి పెంచాలి అని కోరడం జరిగింది. ఈ సమావేశంలో డి శివరాం నాయక్ శంకర్ నాయక్ బాలకృష్ణ నాయక్ సురేష్ నాయక్ లక్ష్మణ్ నాయక్ శంకర్ నాయక్ ఉదయ్ నాయక్ వెంకట్ నాయక్ అనిల్ నాయక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# భూతులు మానుకొని అభివృద్ధిపై దృష్టి పెట్టండి...

### స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే చేపట్టాలి
### సాగు నీటి విడుదల షెడ్యూల్ ప్రకటించాలి
### జిల్లా కమిటీ సమావేశంలో జూలకంటి రంగారెడ్డి



నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి : ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం మానుకొని రాష్ట్ర అభివృద్ధి సంక్షేమంపై దృష్టి పెట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక దొడ్డి కొమరయ్య భవనంలో సిపిఎం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలో ఉన్న పార్టీలతో పాటు ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు బూతు పురాణం సాగిస్తున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలపై మాట్లాడకుండా గాలికి వదిలేసి వ్యక్తిగత దూషణలకు దిగడం సిగ్గుచేటు అన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ప్రధానంగా అభివృద్ధి, సంక్షేమం అమలు కోసం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. పాలకులు ప్రతిపక్షల పార్టీల నాయకుల తీరును చూస్తే ప్రజల అసహ్యించుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు ప్రస్తుత పరిస్థితిలో అనేక ఇబ్బందులలో ప్రజలు ఉన్నారని వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రధానంగా నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టుకు సాగు నుండి విడుదల చేసేందుకు షెడ్యూల్ ను ప్రకటించాలన్నారు. నిరంతరంగా నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులకు బ్యాంకు రుణాలు, రుణమాఫీ వెంటనే చేపట్టాలని పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఆరులైన వారందరికీ కొత్తగా పెన్షన్లు మంజూరు చేయాలని ఎన్నికల ముందు ఇచ్చిన ప్రకారం పెన్షన్ పెంచి ఇవ్వాలని కోరారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని పెండింగ్ ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరారు వ్యవసాయ ప్రణాళికను ప్రకటించాలన్నారు. జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. కాలయాపన చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. గ్రామస్థాయిలో పాలకులు లేకపోవడం వల్ల గ్రామాల అభివృద్ధి కొంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి,నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, పాలడుగు ప్రభావతి, చినపాక లక్ష్మీనారాయణ, వీరేపల్లి వెంకటేశ్వర్లు, బండ శ్రీశైలం, సయ్యద్ హాశం తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి సీనియర్ నాయకులు వంగరి రఘుపతిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు, బిజెపి సీనియర్ నాయకులు వంగరి రఘు తల్లి వంగరి అనసూయ ఇటీవల మరణించగా.నేడు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, గ్రామ మాజీ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి రఘుతోవారు మాట్లాడుతూ ఇటీవల అన్న చనిపోవడం స్వల్ప వ్యవధిలోనే తల్లి చనిపోవడం బాధాకరమని అన్నారు ఆధైర్య పడవద్దు కుటుంబం కోసం ధైర్యంగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## మహిళా రక్షణ కోసం టోల్ ఫ్రీ నెంబరు181 మీ సద్విని చేసుకోవాలి



మిర్యాలగూడ , జూలై 28:-( వార్త మిర్రర్) మహిళల సహాయం, రక్షణ కోసం నిర్దేశించిన టోల్ ఫ్రీ నంబర్ 181ను సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత కోరారు. సోమవారం విలేఖరులతో మాట్లాడుతూ మహిళలపై గృహింస, పని చేసే కోట వేధింపులు, లైంగిక వేధింపులు, వరకట్న వేధింపులకు పాల్పడితే వెంటనే 181కు ఫోన్ చేయాలని కోరారు. అదేవిధంగా ఆడపిల్లల అమ్మకం, అక్రమ రవాణా నివారణ కోసం సమాచారం టోల్ ఫ్రీ నెంబర్ 181కు చేయాలని ఆమె కోరారు. మహిళా సమస్యలపై సలహాలు, కౌన్సెలింగ్, రక్షణకైహెల్ప్ లైన్ నంబర్ 181కు ఫోన్ చేయాలని ఆమె కోరారు. అదేవిధంగా చైల్డ్ లైన్ హెల్ఫ్ కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేయాలని ఆమె కోరారు.అదేవిధంగాబాల్యవివాహాలు నివారణ, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు తమ శాఖ ప్రయత్నిస్తున్నదని ఆమె తెలిపారు. మిర్యాలగూడ ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడి బాట నిర్వహించడం వల్ల 211 అంగన్వాడిల్లో సుమారు 2,862 పిల్లలు నమోదు చేసినట్టు ఆమె తెలిపారు. అయితే కొంత మంది పిల్లలు హాజరు కావడం లేదని, కొంత మంది పిల్లలు హాజరైన పిల్లలు కొంత సమయం ఉండి వెళ్లి పోతున్నారని ఆమె తెలిపారు. వారిని చైతన్య పరచేందుకు తను సూపర్ వైజర్లు ఇంటింటికీ తిరిగి అంగన్వాడీకి నిరంతరాయం వచ్చేలా ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తామని ఆమె తెలిపారు. అంగన్వాడిల్లో ప్రభుత్వ పరంగా లబించే లబ్ధి గురించి తెలియజేస్తామని ఆమె తెలిపారు. ఆమె వెంట బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత ఉన్నారు.

## అంగన్వాడిలకు పిల్లలు సక్రమంగా వచ్చేలా ప్రత్యేక కార్యక్రమం : ఐసిడిఎస్ పిఓ రేఖల మమత

మిర్యాలగూడ , జూలై 28:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడి కేంద్రాలకు పిల్లలు సక్రమంగా వచ్చేలా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించినట్టు మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత తెలిపారు. సోమవారం విలేఖరులతో మాట్లాడుతూ అంగన్వాడి బాట నిర్వహించడం వల్ల 211 అంగన్వాడిల్లో సుమారు 2,862 పిల్లలు నమోదు చేసినట్టు ఆమె తెలిపారు. అయితే కొంత మంది పిల్లలు హాజరు కావడం లేదని, కొంత మంది పిల్లలు హాజరైన పిల్లలు కొంత సమయం ఉండి వెళ్లి పోతున్నారని ఆమె తెలిపారు. వారిని చైతన్య పరచేందుకు తను సూపర్ వైజర్లు ఇంటింటికీ తిరిగి అంగన్వాడీకి నిరంతరాయం వచ్చేలా ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తామని ఆమె తెలిపారు. అంగన్వాడిల్లో ప్రభుత్వ పరంగా లబించే లబ్ధి గురించి తెలియజేస్తామని ఆమె తెలిపారు.



## విద్యార్థులు చదువులో ప్రావీణ్యం పొందేటట్లు ఉపాధ్యాయులు పనిచేయాలి

మిర్యాలగూడ, జూలై 28:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని నల్లగొండ జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం బిక్షపతి సోమవారం సందర్శించి పరిశీలించారు. విద్యార్థులతో ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. విద్యార్థులు అన్ని సబ్జెక్టులో మంచి ప్రావీణ్యం పొందేటట్లు ఉపాధ్యాయులు పనిచేయాలని తెలిపారు. కిచెన్ రూమ్ లోని ఆహార సామాగ్రిని పరిశీలించారు. విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కాకుండా తాగునీటి, పారిశుద్ధ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు వేడివేడి ఆహార పదార్థాలు అందించాలని సూచించారు కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ పార్వతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రైల్వే, కాలువ కోసం సేకరించిన భూమిని రికార్డులో తొలగించాలి

మిర్యాలగూడ , జూలై 28:- (వార్త మిర్రర్) మాడ్గులపల్లి మండలం గజాలపురం గ్రామ శివారులో లో రైల్వే, ఎస్ఎల్బిసి కాల్వ కింద సేకరించిన సర్వే నంబర్ 86, 98లలో ఉన్న భూములను రికార్డుల్లోంచి తొలగించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ కు సోమవారం సమర్పించిన వినతిపత్రంలో ఆలిండియా కిసాన్ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య కోరారు. ఆ సర్వే నంబర్ లతో గందరగోళం సృష్టిస్తున్నారని వెంటనే రైల్వే కోసం, కాల్వ కోసం సేకరించిన భూములను రికార్డుల్లోంచి తొలగించాలని ఆయన కోరారు.

# పాఠశాల విద్యాశాఖలో కీలక పోస్టులు భర్తీ చేయాలి

### టి ఆర్ టి ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ముక్కెర శేఖర్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 28

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దాదాపు 11 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ పాఠశాల విద్యాశాఖలోని కీలక పోస్టులైన మండల విద్యాధికారులు ఉపవిద్యాధికారులు జిల్లా విద్యాధికారులు డైట్ లెక్చరర్స్ బి.ఎడ్ కాలేజీ లెక్చరర్స్ ఐఏఎస్ఇ మరియు ఎస్సీఈఆర్టీ ప్రొఫెసర్ మొదలగు కీలక పోస్టులు భర్తీ చేయకపోవడం వలన విద్యా శిక్షణ, పర్యవేక్షణ అస్తవ్యస్తంగా మారింది. ఉపాధ్యాయ శిక్షణ సంస్థలైన డైట్ కాలేజీలు, బి.ఎడ్ కాలేజీలు, ఐఏఎస్ఈ, ఎస్సీఈఆర్టీ లలో దాదాపుగా 90 శాతం రెగ్యులర్ లెక్చరర్, ప్రొఫెసర్ పోస్టులు గత 15 సంవత్సరాలుగా ఖాళీగా ఉండి చాత్రోపాధ్యాయులకు, ఇన్ సర్వీస్ టీచర్లకు నాణ్యమైన శిక్షణ అందడం లేదు. ఇట్టి శిక్షణా సంస్థలలో కాంట్రాక్టు పద్ధతి, డిప్యూటేషన్ పద్ధతిన సిబ్బందిని నియమించడంతో విద్యా ప్రమాణాలు కొంటుపడుతున్నాయి. పర్యవేక్షణాధికారులైన మండల విద్యాధికారులు, ఉప విద్యాధికారులు, జిల్లా విద్యాధికారుల పోస్టులు చాలావరకు ఇన్చార్జులు, అదనపు బాధ్యతలు కలిగిన వారు ఉండడం వల్ల పర్యవేక్షణ సంపూర్ణంగా జరగక విద్యావ్యవస్థ గాడి తప్పుతున్నది. విద్యాశాఖలో పై పోస్టులను 70% అర్హత కలిగిన స్కూల్ అసిస్టెంట్ మరియు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయ లకు ప్రమోషన్లు కల్పించి 30% రిక్రూట్మెంట్ ద్వారా భర్తీ చేయాల్సి ఉన్నది. విద్యా శాఖలో వేల మంది ఉపాధ్యాయులు ఎం.ఎడ్ ,పిహెచ్డి, స్లేట్, నెట్ పరీక్షలు ఉత్తీర్ణులై ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్న కూడా ఇట్టి విషయమై గత ప్రభుత్వం చొరవ చూపలేదు. ఏకీకృత రూల్స్ ఏర్పాటు చేయలేదు. కనీసం విద్యాశాఖ పై ఉన్నతాధికారులతో యూనియన్ నాయకులతో సమీక్ష సమావేశాలు కూడా నిర్వహించలేదు. ప్రస్తుత ప్రభుత్వం పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా మౌలిక వసతులు ఏర్పాటు చేయడం, ఐఎఫ్బి బ్యానల్స్ ఏర్పాటు, ఇంటర్నెట్ సౌకర్యం ఏర్పాటు ద్వారా కార్పొరేట్ పాఠశాలకు దీటుగా మౌలిక వసతులు ఏర్పాటు చేయుచున్నది. ఈ కొద్ది కాలంలోనే ఉపాధ్యాయుల, గెజిటెడ్ హెడ్మాస్టర్ ల ప్రమోషన్ల ద్వారా ఖాళీలు భర్తీ చేసి విద్యావ్యవస్థ పై తనదైన ముద్ర వేసింది. ముఖ్యమంత్రి విద్యా కమిషన్ ఏర్పాటు చేయడం విద్యాశాఖ పై పలుమార్లు సమీక్ష సమావేశాలు నిర్వహించడం ద్వారా విద్యావ్యవస్థ ప్రక్షాళనకు పూనుకున్నారు. ఇట్టి తరుణంలో ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ నిబంధనలు ఏర్పాటు చేసి విద్యాశాఖ అనే బహుళ అంతస్తుల భవనానికి పిల్లర్స్ లాంటి విద్యాశాఖ అనే వృక్షానికి బలమైన వేళ్లలాంటి పైన పేర్కొన్న శిక్షణాధికారులు, పర్యవేక్షణాధికారుల పోస్టులను సత్వరమే ప్రమోషన్ల ద్వారా, రిక్రూట్మెంట్ ద్వారా భర్తీ చేసి విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని, బడుగు బలహీన వర్గాల పిల్లలందరికీ విద్యా ఫలాలు సంపూర్ణంగా అందేలా చేయాలని ప్రభుత్వాన్ని కోరుచున్నానాని రాష్ట్ర కన్వీనర్ తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ ముక్కెర శేఖర్ ఒక ప్రకటన లో కోరారు.

# తెలంగాణలో కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజం పాదయాత్ర

### శ్రమదానం పాదయాత్రలు పాల్గొననున్న జూలూరి ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్.. జూలై 31 నుండి ఆగస్టు 6వ తేదీ వరకు శ్రమదానం పాదయాత్ర

### పలు నియోజకవర్గాల్లో కొనసాగనున్న మీనాక్షి నటరాజన్ పాదయాత్ర... పీసీసీప్రెసిడెంట్ మహేష్ గౌడ్ ధన్యవాదాలు తెలిపిన జూలూరి ధనలక్ష్మి



దేవరకొండ జూలై 28 వార్త మిర్రర్::తెలంగాణాలో కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పాదయాత్ర ఖరారైంది అని ఈ పాదయాత్రకు సంబంధించిన పూర్తి వివరాలను టీపీసీసీ ప్రకటించింది అని ఈ పాదయాత్ర గొప్ప అవకాశాన్ని కల్పించిన పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన భారత్ జోడోయాత్రి పీసీసీ సంవిధాన్ కమిటీ మెంబర్ టిపిసిసి ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యురాలు జూలూరి ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏఐసీసీఆదేశానుసారం ఈ నెల 31వ తేదీ నుంచి తెలంగాణ ఉమ్మడి జిల్లాల్లో ఒక నియోజక వర్గంలో పాదయాత్ర , శ్రమదానం కార్యక్రమాలు నిర్వహించనుంది అనితెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తన నియోజకవర్గ పర్యటనలో భాగంగా పాదయాత్రలను ప్రారంభించబోతున్నారు అని ఆమె ఈనెల జూలై 31 నుంచి ఆగస్టు 6 వరకు వివిధ నియోజకవర్గాల్లో పాదయాత్రలు, శ్రమదానం కార్యక్రమాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.పాదయాత్రల షెడ్యూల్ ప్రకారం, జూలై 31న పరిగి పట్టణంలో సాయంత్రం పాదయాత్ర చేపట్టి ఈ పాదయాత్ర అనంతరం పరిగి లో రాత్రి బస చేయనున్నారు. ఆగస్టు 1న ఉదయం శ్రమదానం కార్యక్రమంలో పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారనీ అదే రోజు సాయంత్రం ఆంధోల్ నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తారు.ఆగస్టు 2న శ్రమదానం కార్యక్రమంతోపాటు కార్యకర్తల సమావేశం ఉంటుంది సాయంత్రం 5 గంటలకు ఆర్మూరు లో పాదయాత్ర చేపడతారు అని ఆగస్టు 3న ఉదయం శ్రమదానం నిర్వహించి, అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఖానాపూర్ లో పాదయాత్ర ఉంటుంది అని ఆగస్టు 4న ఉదయం శ్రమదానం అనంతరం కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహిస్తారు అని అదే రోజు సాయంత్రం చొప్పదండి లో పాదయాత్ర చేసి రాత్రి బస చేస్తారు అని ఆగస్టు 5న ఉదయం శ్రమదానం అనంతరం సమావేశం నిర్వహించి, సాయంత్రం వర్ధన్నపేట లో పాదయాత్ర చేపడతారు. చివరిగా ఆగస్టు 6న శ్రమదానం, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి పాదయాత్రలను ముగిస్తారు అని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమానికి గాను ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాగూర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , కేతూరి వెంకటేష్, పులి అనిల్‌కుమార్‌లను కో ఆర్డినేటర్లుగా అధిష్టానం నిర్ణయించింది అని కాగా తొలివిడత కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా పరిగి, మెదక్ జిల్లా ఆందోల్, నిజమాబాద్ జిల్లా ఆర్మూర్, ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్, కరీంనగర్ జిల్లా చొప్పదండి, వరంగల్ జిల్లా వర్ధన్నపేట తదితర నియోజకవర్గాల్లో పాదయాత్ర, శ్రమదానం కొనసాగుతుంది అని ఆమె తెలిపారు..

# సమాచార హక్కు చట్టం ప్రతి సామాన్య మానవుడు హక్కు

### సమాచార హక్కు చట్టం మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చెయ్యాలి

### కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన సమాచార చట్టం రక్షణ సమితి సభ్యులు



దేవరకొండ జూలై 28 వార్త మిర్రర్ :సమాచార హక్కు చట్టం-2005 మానిటరింగ్ కమిటీ సభ్యులను ఏర్పాటు చేయాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని అనంతరం సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో సమాచార హక్కు చట్టం మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని అదేవిధంగా వారికి కమిటీ పట్ల దరఖాస్తు చేసుకునే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని వారు కోరారు. అదే విధంగా సమాచార హక్కు చట్టం ప్రభుత్వ అధికారుల పారదర్శక జవాబుదారీతనాన్ని పెంపొందించుటకు జిల్లా వ్యాప్తంగా పటిష్టంగా అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తద్వారా సమాచార హక్కు చట్టం ప్రతి సామాన్య మానవుడు అందుబాటులో ఉంటుందని వారు అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టంపై అవగాహన బోర్డులను ఏర్పాటు చేసి సంబంధిత సమాచారానికై సంప్రదించాల్సిన చరవాణి నెంబర్లను కూడా అందులో పొందుపరచాలని ప్రతి రెండు నెలలకు ఒకసారి సమాచార హక్కు చట్టంపై సమీక్ష నిర్వహించి పటిష్టంగా అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వల్ల సామాన్య ప్రజలకు సమాచార హక్కు చట్టం అందుబాటులో ఉంచడంతో పాటు ప్రభుత్వ అధికారులను జవాబుదారీతనం పెరిగి పాలనలో పారదర్శక సాధ్యమవుతుందని తెలిపారు.గ్రామస్థాయి సెక్రెటరీ నుండి రాష్ట్రస్థాయి ప్రభుత్వ ఉద్యోగి ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం పై అవగాహన కల్పించి బాధ్యతాయుతంగా సమాచారం కోరితే సమాచారం ఇవ్వవలసిందిగా చట్ట ప్రకారం కోరిన వారికి తప్పక సమాచారం ఇచ్చే విధంగా అధికారులకు అవగాహన కల్పించాలని వారు కోరారు.వారితోపాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి అజీమ్, రాష్ట్ర కార్యదర్శి పగిడిమర్రి యాదగిరి లు ఉన్నారు.

# బడంగ్పేట్ ప్రజాభవన్‌లో రేషన్ కార్డులు పంపిణీ చేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

### -బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో 1003 రేషన్ కార్డుల

### -జలపల్లి మున్సిపాలిటీలో 319బి మొత్తం 1322



మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజాభవన్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 1003 మంది అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో గత పదేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 6,42,000 రేషన్ కార్డులు జారీ చేయబడ్డాయి. ప్రత్యేకంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనే 90,000 రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఇది ఒక నిరంతర ప్రక్రియ. ప్రభుత్వాలు మారినా పేదల సంక్షేమం ఆగకూడదు. ప్రతి అర్హుడికి న్యాయం జరిగేలా కార్యక్రమాలు కొనసాగాలి అని అన్నారు.అలాగే, పలు సాంకేతిక లోపాల కారణంగా రేషన్ కార్డుల మార్పులు, చేర్పులు అటకెక్కిపోయిన అంశాన్ని ఆమె ప్రస్తావిస్తూ మీ సేవ కేంద్రాల చుట్టూ ప్రజలు తిరుగుతున్న తతంగం ముగించాలి. సాంకేతిక లోపాలను వెంటనే సరిదిద్దాలి. సవరించిన కార్డులకు రేషన్ వస్తే గానీ వారికి ఉపశమనం. కాబట్టి అధికార యంత్రాంగం నిష్క్రమంగా స్పందించి ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిసీ చైర్మన్ చల్ల నరసింహారెడ్డి సింగిల్ విండో చైర్మన్ మర్రి నరసింహారెడ్డి, మున్సిపల్ కమిషనర్ సరస్వతి, గడ్డనారం బ్యాంక్ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, బాలాపూర్ మండల డిప్యూటీ తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.




### మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో

### పెండింగు పనులను పూర్తి చేస్తాం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

మిర్యాలగూడ జూలై 28:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో చాల రోజుల నుండి పెండింగ్ ఉన్న పనులు పూర్తి చేస్తున్నానని మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ తెలిపారు. సోమవారం సాయంత్రం స్థానిక మునిసిపల్ కార్యాలయ ఆయన ఛాంబర్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని పనులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టానని ఆయన తెలిపారు. మున్సిపాలిటీలో ఇప్పటివరకు 11 కోట్ల రూపాయలు నీటిపన్ను బకాయిలు ఉన్నాయని తాను బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు నెల రోజులలో రోజు 70,000 రూపాయలు చొప్పున వసూలు చేస్తున్నామని, ఇప్పటివరకు 7లక్షల రూపాయలు వసూలు చేశామని ఆయన తెలిపారు. ఆస్తిపన్ను వసూలుకు బృందాలు ఏర్పాటు చేసి వసూలు ముమ్మరం చేశానని, రూ5లక్షలు వసూలు చేశామని తెలిపారు. ఆస్తి పన్ను సంవత్సరానికి 9 కోట్ల రూపాయలు ఉండగా పన్ను సవరణ చేపట్టామని, నూతన భవనాలకు అంచనా పన్ను విధిస్తున్నామని దీంతో ఆస్తి పన్ను ద్వారా 16 కోట్ల రూపాయలు వసూలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించామని ఆయన తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ పరిధిలో 48 చోట్ల చేసిన లే అవుట్ల ద్వారా మున్సిపాలిటీకి వచ్చిన 10 శాతం భూమి ఆక్రమణకు గురికాకుండా భూమి చుట్టూ ఫెన్సింగ్ చేస్తున్నామని ఆయన తెలిపారు. రక్షిత మంచి నీటి సరఫరా పారిశుధ్యం మెరుగు పరచే చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు.



### లిటిల్ ఛాంపియన్స్ 7క్రికెట్ టోర్నీ

### ప్రారంభించిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి

మిర్యాలగూడ, జూలై 28:-( వార్త మిర్రర్) క్రికెట్ క్రీడాకారులు ప్రతిభ కనబరచి జాతీయ స్థాయికి ఎదగాలని మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపూ రాజీవ్ గాంధీ స్టేడియంలో లిటిల్ పాఠశాల స్థాయి ఛాంపియన్స్ క్రికెట్ టోర్నమెంట్ ను కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, నిర్వాహకులు, సీనియర్ క్రీడాకారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూవిద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో సత్తా చాటాలన్నారు. టోర్నమెంట్ ఎస్పిఆర్ స్కూల్, కాకతీయ స్కూల్స్ మధ్య తొలి మ్యాచ్ టాస్ వేసి ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. యంగ్ క్రికెటర్స్ క్లబ్ అధ్యక్షులు ఎస్ఎస్పి శ్రీనివాస్, ఆడవత్ అశోక్, జిమ్ రవి, అతీఫ్ నిర్వాహకులు మోయిద్ మాట్లాడుతూ క్రమశిక్షణ పట్టుదలతో క్రికెట్ పోటీలలో మ్యాచ్ లను ఆడి ప్రతిభను కనబరచాలన్నారు.




### తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన

### వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని మంత్రికి విజ్ఞప్తి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 28..... తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు బొజ్జ యాదగిరి. దళిత జన సమితి ఆధ్వర్యంలో, రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని "దళిత రత్న" బొజ్జ యాదగిరి దళిత జన సమితి వ్యవస్థాపకులు, కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా ఉద్యమకారులు ఎంతో మంది, తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి అనేక ప్రజా ఉద్యమాలు చేసి, నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ, సొంత గోడు లేకుండా అద్దె ఇళ్లలో నివసిస్తూ, ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని మంత్రికి వివరించారు. వారిని గుర్తిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఇంది రమ్మ ఇల్లు నిర్మాణం చేసి, వారి కలను సకారం చేయాలని వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు. సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండె సంపత్, రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బొజ్జ రమేష్, రాష్ట్ర కార్యదర్శి భావండ్లపల్లి గంగాధర్, రాష్ట్ర బీసీ సంఘ నాయకులు ఎదునూరి సంపత్, ఉప్పల్ కాంసెస్సీ మైనార్టీ సెల్ ఇంచార్జ్ సయ్యద్ మాజిద్, కుమార్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



### ఇందిరమ్మ కమిటీలు కొత్త రేషన్ కార్డులను అందజేయాలి

### 10ఏళ్లల్లో ఒక్క ఇల్లు, రేషన్ కార్డు.. BRS ఇవ్వలేదు: కిచ్చెన్న

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 28 ... రేషన్ కార్డుల్లో పేర్ల సవరణలు, పుట్టిన పిల్లల పేర్ల నమోదుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.ఇవాళ తుక్కుగూడ కార్యాలయంలో మాట్లాడుతూ. రాష్ట్రవ్యాప్తంగా నూతన రేషన్ కార్డులను సోమవారం నుంచి జారీ చేస్తున్నట్లు చెప్పారు.లబ్ధిదారులకు ఇందిరమ్మ కమిటీలు ఇంటి ఇంటికీ వెళ్లి ఇవ్వాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతీ ఒక్కరికీ నాణ్యమైన సన్నబియ్యం ఇవ్వటం జరుగుతుందని ప్రజలకు తెలియజేయాలని సూచించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికీ చేరేలా సోషల్ మీడియా, ప్రధాన మీడియాను వినియోగించి అర్హులకు, లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని 10ఏళ్లల్లో కనీసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. లబ్ధిదారులకు నేరుగా ఇంటికి వచ్చి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని కిచ్చెన్న హామీ ఇచ్చారు. రేషన్ కార్డు కోసం లంచాలు ఏ ఒక్కరికీ ఇవ్వొద్దని లక్ష్మారెడ్డి నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## అనారోగ్యంతో వీరాపూర్ (ప్రథమ) మాజీ సర్పంచ్ బొలిశెట్టి గంగారాం మృతి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూలై 28

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక సభ్యులు బొలిసెట్టి గంగారాం (75)అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఇతడు1981 నుండి 1988 వీరాపూర్ గ్రామ ప్రథమ సర్పంచ్ గా సేవల%శీ%దించి గ్రామ ప్రజల మనుసులో చెరగని ముద్ర వేశారు. ఇటీవల అనారోగ్యానికి గురైన గంగారం ఆదివారం రోజున ఆరోగ్యం విషమించి మృతి చెందారు. గ్రామ ప్రజలు, ప్రతి కుటుంబం సభ్యులు శోకతప్త హృదాయాలతో గంగారాం అంతిమ యాత్రలో పాల్గొని అంతిమ వీడ్కోలు పలికారు. ఆయన మృతికి కాంగ్రేస్ నాయకులు మాజీ సర్పంచులు అల్లకొండ సాయాగౌడ్, తాజా మాజీ సర్పంచ్ నీలి మల్లయ్య, నాయకులు కిషన్ రావు, దొమ్మటి రామస్వామి, స్వామిరెడ్డి, ఆకుల అంజయ్య, భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ తిరుమల శంకర్, తిరుమల గంగారెడ్డి, అత్తినేని చిన్న రాజన్న, సాగర్, ముత్యాలు, ఉప్పు గంగారెడ్డి, నర్సారెడ్డి, చెట్లపెల్లి అంజన్న, సోమ రాజు, గంగారెడ్డి, చెదలు శంకర్, రాజబాబు, సాయబ్ తదితరులు తీవ్ర సంతాపం ప్రకటించారు. ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు.



## ఆకలితో ఉన్నవారికి కడుపు నింపడం గొప్ప సేవా

మిర్యాలగూడ జూలై 28:-( వార్త మిర్రర్ ) ఏది ఆశించకుండా ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం, ఆపదలో ఉన్న వారినీ ఆదుకోవడం రోటరీ క్లబ్ సేవలో భాగమని క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. నూతన రోటరీ క్లబ్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఎంతో కొంత సేవల కోసం వెచ్చించాలని అన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ తిరునగరు భార్గవ్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు మరిన్ని చేయాలన్నారు. రాయపూడి భవాని అధ్యక్షులుగా, కార్యదర్శిగా వాసవీ రేపాల బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో మాజీ గవర్నర్ గౌరు దయాకర్, వరల్డ్ రికార్డర్ ఇన్ మైండ్ పవర్, మోటివేటర్ టి.వేణుగోపాల్ రెడ్డి ప్రసంగించారు. తిరునగరు నాగలక్ష్మి భార్గవ్, టి.పద్మావతి, శైలజ, రజిత, అనిత, రమ్యలు రోటరీ క్లబ్ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. సమావేశంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మిర్యాలగూడ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, రేపాల అంతయ్య, గుడిపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బాలు నిర్మలకు ఓయూ డాక్టరేట్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 28.... ఖమ్మం జిల్లా బోనకల్ మండలం బోనకల్ గ్రామానికి చెందిన బాలు నిర్మల కు ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో "బోయ జంగయ్య కథలో మానవతా దృక్పథము" అనే అంశంపై ఆచార్య మాదిరెడ్డి అండమ్మ పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకు గాను ఆమెకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టర్ ప్రదానం చేసింది. పేద కుటుంబంలో పుట్టిన అమ్మాయి పీహెచ్డీ సాధించటం పట్ల తమ తల్లిదండ్రులు అదేవిధంగా ఊరు ప్రజలు ఆమెను అభినందించడం జరిగింది. ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని పీజీని పూర్తిచేసి అదేవిధంగా ఎంఈడి కూడా కంప్లీట్ చేసి ఇంత ఉన్నత స్థానానికి చేరుకోవడం పట్ల యూనివర్సిటీ ఆచార్యులు కూడా ఆమె పట్ల హర్షం వ్యక్తం చేశారు.



## జిల్లాస్థాయి అథ్లెటిక్స్ లో ప్రతిభ

మిర్యాలగూడ ,జూలై 28:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ అభ్యాస్ టెక్నో హైస్కూల్ విద్యార్థులు సోమవారం నల్గొండలో జరిగిన అథ్లెటిక్స్ పోటీలలో ప్రతిభ చాటినట్లు పాఠశాల చైర్మన్ వంగాల నిరంజన్ రెడ్డి, డైరెక్టర్ వంగాల పుష్పలత తెలిపారు. పాఠశాలలో ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అండర్ 20 కేటగిరీలో 100 మీటర్ల అథ్లెటిక్స్ లో ఎస్. శిశిందర్ మొదటి స్థానం సాధించగా, ట్రైయాతలాన్ పోటీలలో అండర్ 14 విభాగంలో వి. బాలోజీ రెండోస్థానం సాధించి సత్తా చాటినట్లు తెలిపారు. పాఠశాలలో చదువుతోపాటు పీఈటీలు సతీష్ ,నవీన్, వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో క్రీడలకు సైతం అధిక ప్రాధాన్యమిస్తున్నామని, ఈ నేపథ్యంలోనే పలువురు క్రీడాకారులు జిల్లా స్థాయిలో ప్రతిభ చాటినట్లు తెలిపారు. పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు త్వరలో వరంగల్ లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు.

### భారత్‌లో ఆన్‌లైన్ షాపింగ్ గురించి విస్తుపోయే విషయాలు..! తెలిస్తే అవాక్కే..

భారతదేశ మొత్తం రిటైల్ అమ్మకాలలో ఈ-కామర్స్ వాటా 7శాతం. ఇంటర్నెట్ ఉపయోగించే 850 మిలియన్ల మందిలో 25శాతం కంటే తక్కువ మంది ఆన్‌లైన్‌లో షాపింగ్ చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ-కామర్స్ రాబోయే కాలంలో మరింత వృద్ధి చెందుతుందని మెకిన్సే నివేదిక తెలిపింది.ఇప్పుడు అంతా ఆన్‌లైన్ మయం. ఏది కొనాలన్న, ఏది తినాలన్న ఆన్‌లైన్‌నే ఆశ్రయిస్తున్నారు జనాలు. ఆన్‌లైన్ షాపింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అటు ఈ కామర్స్ సంస్థలు, కొన్ని యాప్స్ మంచి మంచి ఆఫర్స్ ఇస్తుండడంతో ఎక్కువగా ఆన్‌లైన్‌లోనే కొంటున్నారు. అయితే ఆన్‌లైన్ షాపింగ్‌కు సంబంధించి మెకిన్సే నివేదిక సంచలన విషయాలను బయటపెట్టింది. కేవలం 20 నుంచి 25 శాతం మంది మాత్రమే ఆన్‌లైన్ షాపింగ్ చేస్తున్నారని తేలింది. అంటే 850 మిలియన్ల ఇంటర్నెట్ వినియోగదారులలో 200 మిలియన్ల కంటే తక్కువ మంది మాత్రమే ఆన్‌లైన్‌లో షాపింగ్ చేస్తున్నారు.ఇతర దేశాలతో పోలిస్తే..?అమెరికా, చైనా మొదలైన అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే, మన దేశంలో ఈ-కామర్స్ వ్యాపారం తక్కువ స్థాయిలోనే ఉంది.

# హలో బిసి విద్యార్థి ఛలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జులై 28... ఉస్మానియా యూనివర్సిటీ సోమవారం హలో బీసీ విద్యార్థి చలో ఢిల్లీ పోస్టర్ను ఆవిష్కరించారు. యూనివర్సిటీలో త్వరలో జరగబోయే వర్షాకాల పార్లమెంట్ సమావేశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు విద్యా, ఉద్యోగ,స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లను ఆమోదిస్తూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఏకాభిప్రాయంతో రాష్ట్రపతికి పంపించిన తీర్మానాన్ని పార్లమెంట్ ఉభయ సభల ఆమోదంతో కోర్టు వివాదాలకు అవకాశం లేకుండా,న్యాయ సమీక్షకు దూరంగా ఉండేందుకు 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మనబోయిన సైదులు యాదవ్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఆగస్టు ఒకటో తారీఖున ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించనున్న ధర్నా కార్యక్రమం పోస్టల్ ఆవిష్కరణ సోమవారం ఆర్ట్స్ కళాశాల వేదికగా బీసీ విద్యార్థులు బహుజన విద్యార్థి సంఘాలు మరియు బీసీ ప్రొఫెసర్లు సమక్షంలో పోస్టల్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఇంటెలెక్చ్యువల్ ఫోరమ్ అధ్యక్షులు రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, ప్రొ. శ్రీనివాస్, ప్రొ. చల్లమల వెంకటేష్, ప్రొ. రామ్ షెఫర్డ్ లు మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాలలో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోధించి, 9 వ షెడ్యూల్ లో పెట్టాలని, ముస్లిం లను తీసివేయాలి అనే బీజేపీ ప్రభుత్వం వైఖరి తప్పు పడుతూ 1971 లో అనంత రామన్ కమిషన్ ఆధ్వర్యంలో 6 ముస్లిం ఉప కులాలను చేర్చిన విషయం మర్చిపోయారా అని వారు తెలిపారు. బీజేపీ ప్రభుత్వం ఈ సమావేశాలలో బిల్లును 9 షెడ్యూల్ లో పెట్టాలి అని ప్రదానం గా డిమాండ్ చేస్తున్నామన్నారు. లేకపోతే తెలంగాణ లో బీసీ ల ద్రోహ చేసినవారు



అవుతారు అని వారు తెలిపారు.రాజ్యాంగం ప్రకీయ త్వరగా పూర్తి చేయాలనీ వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఐఓబిసి అధ్యక్షులు వేణు అవారి, టిఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు బారీ అశోక్, తెలంగాణ బీసీ విద్యార్థి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు లింగం యాదవ్,విజేఎస్ ఓయూ అధ్యక్షులు రమేష్ యాదవ్, బీసీ ఎస్ఎఫ్ నాయకులు గణేష్,, సురేష్,, అభిరామ్,శంకర్, కార్తీక్, సత్యం, శశి,నవీన్, సాదిక్,రఘు ,దినేష్, అభిలాష్ ,కొమరవెల్లి ,శరత్, అన్సార్ ,వినోద్, సాయి, వెంకటేష్, శ్రీనివాస్,గణేష్, మనోజ్, శివ పాల్గొన్నారు.

# కీలక రంగాలు కుదేలు

### గనులు, విద్యుదుత్పత్తిలో నిస్తేజం
### జూన్‌లో 1.5 శాతంగానే వృద్ధిరేటు
### గత నెల 10 నెలల కనిష్ఠానికి ఐఐపీ పతనం



న్యూఢిల్లీ, జూలై 28: దేశీయ పారిశ్రామిక రంగాన్ని నిస్తేజం ఆవరించింది. ఈ ఏడాది మొదలు పారిశ్రామికోత్పత్తి క్షీణిస్తున్నది మరి. మార్చి నుంచి క్రమేణా పడిపోతున్న వృద్ధిరేటు.. గత నెల దాదాపు ఏడాది కనిష్ఠాన్ని తాకింది. జూన్‌లో 10 నెలల కనిష్ఠ స్థాయిని సూచిస్తూ పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపీ) 1.5 శాతానికే పరిమితమైందని సోమవారం విడుదలైన అధికారిక గణాంకాల్లో తేలింది. గత ఏడాది ఆగస్టు తర్వాత ఈ స్థాయిలో ఉత్పాదక వృద్ధి నమోదు కావడం ఇదే తొలిసారి. ఇక నిరుడు జూన్‌లో 4.9 శాతం వృద్ధిని ఐఐపీ చూపింది.

**గనులు, విద్యుత్తు రంగాలు డీలా**

గనులు, విద్యుత్తు రంగాల్లో ఉత్పాదకత డీలా పడింది. అయితే దేశ ఆర్థిక ప్రగతికి రథ చక్రాలైన ఈ రెండు రంగాల్లో మందగమనం ఇలాగే కొనసాగితే.. మొత్తం జీడీపీ వృద్ధిని అది ప్రభావితం చేస్తుందన్న ఆందోళనలు ఇప్పుడు కనిపిస్తున్నాయి. ఏడాది క్రిందటితో పోల్చితే ఈ జూన్‌లో గనుల రంగంలో ఉత్పత్తి వృద్ధిరేటు 10.3 శాతం నుంచి 8.7 శాతానికి తగ్గింది. ఫలితంగా విద్యుదుత్పత్తిపై పెద్ద ఎత్తునే ప్రభావం పడింది. పోయినసారి జూన్‌లో దేశీయ విద్యుదుత్పత్తిలో 8.6 శాతం వృద్ధి నమోదైంది. కానీ ఈ జూన్‌లో 2.6 శాతంగానే ఉన్నది. ఇప్పటికీ దేశంలో విద్యుత్తు అవసరాలు అత్యధికంగా తీరేది బొగ్గు ద్వారానే. దీంతో తగ్గిన బొగ్గు ఉత్పత్తి ప్రభావం.. వెంటనే విద్యుత్తు తయారీపై కనిపించిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

**తయారీ వృద్ధీ అంతంతే..**

కీలకమైన తయారీ రంగంలోనూ గత నెల వృద్ధిరేటు అంతంతమాత్రంగానే ఉన్నది. గత ఏడాది జూన్‌లో 3.5 శాతంగా నమోదవగా, ఈ జూన్‌లో అది 3.9 శాతానికి పెరిగిందని జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్‌వో) తమ తాజా నివేదికలో వెల్లడించింది. కాగా, ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) తొలి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో ఐఐపీ వృద్ధి కేవలం 2 శాతంగానే ఉన్నది. ఏడాది క్రితం 5.4 శాతంగా ఉండటం గమనార్హం. దీంతో 11 నెలల కనిష్ఠానికి దిగజారినైట్టెంది. ఈ ఏడాది జనవరి-మార్చిలో 4 శాతంగా ఉన్నట్టు ఎన్ఎస్‌వో చెప్తున్నది. ఇదిలావుంటే ఈ ఏడాది మే నెలలో ఐఐపీ వృద్ధిరేటును ఎన్ఎస్‌వో సవరించింది. ముందుగా 1.2 శాతంగా ప్రకటించగా, దాన్నిప్పుడు 1.9 శాతానికి పెంచింది. క్యాపిటల్ గూడ్స్ రంగంలో వృద్ధిరేటు ఏడాది వ్యవధిలో 3.6 శాతం నుంచి 3.5 శాతానికి తగ్గింది. కన్స్యూమర్ డ్యూరబుల్స్ ఉత్పాదక వృద్ధి గత జూన్‌తో చూస్తే ఈ జూన్‌లో 8.8 నుంచి 2.9 శాతానికి పడిపోయింది. కన్స్యూమర్ నాన్-డ్యూరబుల్స్ రంగంలోనూ ఉత్పత్తి వృద్ధిరేటు 1 శాతం నుంచి మైనస్ 0.4 శాతానికి దిగింది. మౌలిక/నిర్మాణ రంగంలోనూ 8.2 శాతం నుంచి 7.2 శాతానికి ఉత్పత్తి క్షీణించింది. ప్రైమరీ గూడ్స్ ఉత్పత్తిలో వృద్ధిరేటు 6.3 శాతం నుంచి మైనస్ 3 శాతానికి పతనమైనట్టు తాజా గణాంకాల్లో తేలింది.

# స్టార్‌లింక్ ఇచ్చేది 20 లక్షల కనెక్షన్లే

### ఆ సంస్థతో టెల్కోలకు పోటీ ఉండదు.. కేంద్రం వెల్లడి

న్యూఢిల్లీ: అమెరికన్ శాటిలైట్ కమ్యూనికేషన్స్ సంస్థ స్టార్‌లింక్ నుంచి బీఎస్ఎన్ఎల్‌లాంటి దేశీ టెలికం సంస్థలకు ఎలాంటి పోటీ ఉండబోదని కేంద్ర టెలికం శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. ప్రస్తుత సామర్థ్యాలను బట్టి స్టార్‌లింక్ భారత్‌లో గరిష్ఠంగా 200 ఎంబీపీఎస్ స్పీడ్‌తో 20 లక్షల కనెక్షన్లు మాత్రమే ఇవ్వగలదని ఆయన తెలిపారు. దీనితో టెలికం సర్వీసులపై ఎలాంటి ప్రభావం ఉండదని చెప్పారు. ఈ సర్వీసులను పొందాలంటే ముందుగా భారీ మొత్తం వెచ్చించడంతో పాటు ప్రతి నెలా సుమారు రూ. 3,000 వరకు చెల్లించాల్సి రావచ్చని మంత్రి చెప్పారు. ప్రభుత్వ రంగ బీఎస్ఎన్ఎల్‌కి గణనీయంగా కార్య కలాపాలున్న గ్రామీణ, మారుమూల ప్రాంతాలే లక్ష్యంగా శాట్‌కామ్ సర్వీసులు ఉండనున్న నేప థ్యంలో మంత్రి వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. బీఎస్ఎన్ఎల్ 4జీ సర్వీసుల విస్తర ణ పూర్తయిందని ఆయన చెప్పారు. ప్రస్తుతం మార్కెటింగ్‌పైనే దృష్టి పెడుతున్నట్లు, టారిఫ్‌లు పెంచే ప్రతిపాదనేదీ లేనట్లు మంత్రి వివరించారు. బీఎస్ఎన్ఎల్‌లో చైనా పరికరాల వినియో గంపై స్పందిస్తూ, పూర్తిగా దేశీ సాంకేతికతల వినియోగానికి ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు.




### టాటా కంపెనీకి డిమాండ్ నోటీసు..
# రూ.7,800 కోట్లు బాకీ

సర్దుబాటు స్థూల ఆదాయం (ఏజీఆర్) బకాయిలు సుమారు రూ.7,800 కోట్లు చెల్లించాలని కోరుతూ టాటా కమ్యూనికేషన్స్‌కు టెలికాం విభాగం షోకాజ్ కమ్ డిమాండ్ నోటీసు జారీ చేసింది. ఇవి 2005-06 నుంచి 2023-24 మధ్య కాలానికి సంబంధించిన ఏజీఆర్ బకాయిలుగా డిమాండ్ నోటీసులో పేర్కొంది. '2005-06 నుంచి 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.7,827.55 కోట్ల షోకాజ్ కమ్ డిమాండ్ నోటీసులు భారత టెలికమ్యూనికేషన్స్ విభాగం నుంచి జూన్ 30, 2005 నాడు అందాయి' అని టాటా కమ్యూనికేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఏఎస్ లక్ష్మీనారాయణ్ తెలిపారు. ఇందులో ఐఎస్పీ (ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్) లైసెన్స్ కింద 2010-11 ఆర్థిక సంవత్సరానికి, ఎన్ఎల్‌డీ (నేషనల్ లాంగ్ డిస్టెన్స్) లైసెన్స్ కింద 2007, 2010 ఆర్థిక సంవత్సాలకు కంపెనీ క్లెయిమ్ చేసిన మినహాయింపులు రూ .276.68 కోట్లను కూడా పేర్కొన్నట్లు ఆయన చెప్పారు. అయితే ఐఎల్‌డీ (ఇంటర్నేషనల్ లాంగ్ డిస్టెన్స్), ఎన్ఎల్‌డీ, ఐఎస్పీ లైసెన్సులకు సంబంధించి టాటా కమ్యూనికేషన్స్ గతంలో దాఖలు చేసిన అప్పీళ్లు సుప్రీంకోర్టు, టెలికాం ట్రిబ్యునల్ టీడీఎస్ఏటీ వద్ద పెండింగ్ లో ఉన్నాయి. పాత టెలికాం లైసెన్స్ విధానం యూఏఎస్ఎల్ కింద ఏజీఆర్‌పై 2019లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో కంపెనీ అప్పీళ్లను ప్రస్తావించలేదని లక్ష్మీనారాయణ్ తెలిపారు. కాబట్టి తమ లైసెన్సులు యూఏఎస్ఎల్‌కి భిన్నమని కంపెనీ భావిస్తోందని, స్వతంత్ర న్యాయ అభిప్రాయాల ఆధారంగా తన స్థానాన్ని సమర్థించుకోగలదని లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.




# ఇన్వెస్టర్లూ.. ఇవిగో కొత్త ఫండ్‌లు




మోతీలాల్ ఓస్వాల్ మ్యూచువల్ ఫండ్.. స్పెషల్ అపార్చునిటీస్ ఫండ్ పేరుతో న్యూ ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్‌వో)ను ప్రకటించింది. ఆగస్ట్ 8తో ముగుస్తుంది. తిరిగి ఆగస్ట్ 21 నుంచి పెట్టుబడులకు అందుబాటులోకి వస్తుంది. వ్యాపార పరంగా ప్రత్యేక అవకాశాలను చూస్తున్న కంపెనీల్లో ఈ పథకం పెట్టుబడులు పెడుతుంది. కార్పొరేట్ స్థాయిలో కంపెనీ వ్యాపారాల విభజన, విలీనాలు, కొనుగోళ్లు, ప్రభుత్వ విధానాల్లో మార్పులు, ఏదైనా రంగాల్లో కొత్తగా అవకాశాలు ఏర్పడుతుండడం, నియంత్రణపరమైన మార్పులను అవకాశాలుగా మలుచుకుని ఇన్వెస్ట్ చేస్తుంది. కనీసం రూ.500 నుంచి ఇన్వెస్ట్ చేసుకోవచ్చు. పెట్టుబడిని మొదటి మూడు నెలల్లో వెనక్కి తీసుకుంటే 1% ఎగ్జిట్ లోడ్ చార్జీ పడుతుంది. ఆ తర్వాత ఉపసంహరణపై ఎలాంటి చార్జీలుండవు. ఈ పథకంలో రిస్క్ ఎక్కువ. నిఫ్టీ 500 టీఆర్ఐ ఈ పథకం పనితీరుకు ప్రామాణికం. అజయ్ ఖండేల్‌వాల్, అతుల్ మెహ్రా, బాలచంద్ర షిండే, రాకేశ్ శెట్టి, సునీల్ సావంత్ ఫండ్ మేనేజర్లుగా సేవలు అందించనున్నారు. జెరోధా మ్యూచువల్ ఫండ్ కొత్తగా జెరోదా మల్టీ అస్సెట్ ప్యాసివ్ ఫండ్ ఆఫ్ ఫండ్ (ఎఫ్‌వోఎఫ్)ను ప్రారంభించింది. ఈక్విటీ, డెట్ ఇండెక్స్ ఫండ్స్/ఈటీఎఫ్‌లు, కమోడిటీ ఈటీఎఫ్‌లలో ఇన్వెస్ట్ చేస్తుంది. ఆగస్ట్ 8న ఎన్ఎఫ్‌వో ముగుస్తుంది. ఐదు పనిదినాల అనంతరం తిరిగి క్రయ, విక్రయాలకు అందుబాటులోకి వస్తుంది. ఈక్విటీ, డెట్, కమోడిటీల్లో పెట్టుబడులకు ఈ పథకం వీలు కల్పిస్తుంది. పోర్ట్‌ఫోలియోకి రిస్క్, అస్థిరతలు తగ్గించడం ప్రధాన ధ్యేయం. ముఖ్యంగా 50-70 శాతం పెట్టుబడులను ఈక్విటీ ఈటీఎఫ్/ఇండెక్స్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేస్తుంది. 10%-%20 శాతం డెట్ ఈటీఎఫ్/ఇండెక్స్ ఫండ్స్, 20%-%30 శాతం కమోడిటీ ఈటీఎఫ్‌లకు (బంగారం, వెండి) కేటాయిస్తుంది. పెట్టుబడులను వివిధ సాధనాల మధ్య వైవిధ్యం చేసుకోవాలని చూసే వారి కోసం ఈ పథకం తీసుకొచ్చినట్టు తెలుస్తోంది.